

సౌత్‌జోన్ యూత్ ఫెస్టివల్‌కు వైవీయూ విద్యార్థులు

ప్రజాశక్తి- కడప అర్బన్ : తమిళనాడు రాష్ట్రంలోని చెన్నైలో ఈ నెల 19 నుంచి 23 వరకు హిందుస్తాన్ యూనివర్సిటీలో 39వ ఇంటర్ యూనివర్సిటీ సౌత్ జోన్ యూత్ ఫెస్టివల్‌లో పాల్గొనేందుకు యోగి వేమన విశ్వవిద్యాలయం విద్యార్థులు, టీమ్ మేనేజర్లు బృందం గురువారం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ కల్చరల్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి.విజయభారతి మాట్లాడుతూ లలితకళ విభాగం విద్యార్థులు ధనంజయ (పెయింటింగ్), గణేష్ (శిల్పం), పునీత్ (రంగోలి), అరవింద్ (కార్టూన్), దేవదాస్ (పోస్టర్ పెయింటింగ్), విజయ్ (కోలేజ్) రంగంలలో 40 విశ్వవిద్యాలయం విద్యార్థులు తో పోటీ పడనున్నారని తెలిపారు. టీమ్ మేనేజర్లుగా లలిత కళ విభాగం అధ్యాపకులు చదలవాడ వెంకటేష్, బి.ఈరప్ప వ్యవహరిస్తున్నారని వివరించారు. విసి ప్రొఫెసర్ బెల్లంకొండ రాజశేఖర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పుత్తా పద్మ, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి.శ్రీనివాస్, కల్చరల్ సెల్ సభ్యులు, లలిత కళ విభాగం అధిపతి డాక్టర్ కోట మృత్యుంజయ రావు, యువజనోత్సవాలలో పాల్గొనే విద్యార్థులను అభినందించారు.

ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను

టెట్ నుంచి మినహాయించాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-కడప అర్బన్

సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయించాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు కోరారు. గురువారం కలెక్టరేట్ ఎదుట నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025, సెప్టెంబర్ 1న సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పునుసరించి ప్రతి ఉపాధ్యాయుడు టెట్ పరీక్ష తప్పనిసరిగా ఉత్తీర్ణత కావాలని ఉందని, అయితే 2010కి ముందు నియామకం పొందిన ప్రతి ఉపాధ్యాయుడు డిఎస్‌సి పరీక్ష ద్వారా నియామకమైనవారని పేర్కొన్నారు. పాఠశాల విద్యాశాఖ నిర్వహించే ప్రతి శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటున్నారని, ఇలాంటి సందర్భంలో ఉపాధ్యాయులందరూ టెట్ పరీక్ష ఉత్తీర్ణులు కావాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అందరిలో ఆందోళన కలిగిస్తుందని తెలిపారు. విద్యాశాఖామంత్రి సుప్రీంకోర్టు తీర్పుపై రివ్యూ పిటిషన్ దాఖలు చేస్తామని చెప్పినా ఆచరణలో అమలు కాలేదని తెలిపారు. ఇటీవల విద్యాశాఖామంత్రి కేంద్ర విద్యాశాఖామంత్రిని కలిసిన సందర్భంలోనూ ఈ అంశాలను ప్రస్తావించకపోవడం ఉపాధ్యాయులలో తీవ్ర అసంతృప్తికి దారితీస్తుందని పేర్కొన్నారు. 2025 జూన్‌లో బదిలీ కోరుకున్న వందలాదిమంది ఉపాధ్యాయులు నేటికీ రిలీవింగ్‌కు నోచుకోలేదని, తాజాగా విద్యాశాఖ 1146 మంది అకడమిక్ ఇన్స్ట్రక్టర్లను నియమిస్తోందని చెప్పారు. కనీసం ఈ సమయంలో కూడా రిలీవ్ కావాల్సిన ఉపాధ్యాయుల గురించి విద్యాశాఖ ఆలోచించకపోవడం చాలా బాధాకరమన్నారు. సింగిల్ టీచర్స్ స్కూల్స్‌లో పని చేస్తున్న ఉపాధ్యాయులు సెలవులు వినియోగించుకునే అవకాశం ఉండటం లేదని పేర్కొన్నారు. సెలవు ఆమోదం పొందాలంటే పరిసర ప్రాంతాల పాఠశాలల నుంచి వేరొక ఉపాధ్యాయుడిని నియమించాల్సి ఉంటుందని చెప్పారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఐదు ఆప్షనల్ సెలవులు ఒకదానిని కూడా వినియోగించుకోలేకపోతున్నారని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులకు 100 రోజుల ప్రణాళిక పేరుతో ప్రతి ఆదివారం, రెండవ శనివారం, పండుగ సెలవు దినాల్లో కూడా పాఠశాలకు హాజరుకావాలనడంతో పాటు, రోజూ పరీక్ష నిర్వహించి అదే రోజు మార్కులు అప్లోడ్ చేయాలని, ఒకవేళ విద్యార్థి పరీక్ష ఫెయిల్ అయితే రోజువారి పరీక్షా పత్రాలు విద్యాశాఖకు సంబంధించిన అధికారులతో వెరిఫై చేయిస్తామని చెప్పడం వల్ల విద్యార్థులకు, ఉపాధ్యాయులపై తీవ్ర ఒత్తిడి పెరుగుతుందని చెప్పారు. ప్రాథమిక విద్యలో ప్రారంభించిన 75 రోజుల ప్రణాళిక సైతం ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులపైన కూడా ఒత్తిడి కలిగించేదిగా ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి సమస్యల పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ నరసింహారావు, జిల్లా కార్యదర్శులు ఎజాస్ అహ్మద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కృష్ణారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల చంద్రశేఖర్, గాజుల పల్లె గోపీనాథ్, సుబ్రహ్మణ్యం, ఎంవీఎస్ రాజు, గురుమోహన్, చెన్నయ్య, మహబూబ్ బాషా, రామకేశవ, శివప్రసాద్, గోపి నాథ్, బాబు, నాగన్న, నాగరాజు, ప్రసాద్, ప్రకాష్ బాబు, ప్రవీణ్ కుమార్ రెడ్డి, కరిముల్లా, సునీల్ కుమార్, అశ్వాక్ అహ్మద్, విజయ్ కుమార్, కిరణ్ బాబు పాల్గొన్నారు.



నిరసన ర్యాలీలో యుటిఎఫ్ నాయకులు

స్మార్ట్ కిచెన్ వ్యవస్థ దేశానికే ఆదర్శం

ప్రజాశక్తి-కడప ప్రతినిధి

జిల్లాలో చేపట్టిన స్మార్ట్ కిచెన్ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిలో నిర్వహించిన కలెక్టర్ల సమావేశంలో స్మార్ట్ కిచెన్ అంశం ప్రస్తావనకు వచ్చింది. ముఖ్యమంత్రి, విద్యా శాఖ మంత్రి లోకేష్ కలెక్టర్ శ్రీధర్‌ను అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ జిల్లాలో 136 పాఠశాలల్లో 10,322 మంది విద్యార్థులకు ఐదు స్మార్ట్ కిచెన్‌ల ద్వారా పోషక విలువలతో కూడిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. పౌష్టికాహారం విద్యార్థులకు వేడిగా, రుచిగా అందించేలా స్మార్ట్ కిచెన్ కార్యక్రమాన్ని చేపట్టామని వివరించారు. ప్రతి మండలానికి ఓ స్మార్ట్ కిచెన్ పెట్టి పాఠశాలలకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నామన్నారు. స్మార్ట్ కిచెన్ కోసం 3 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్, బయో గ్యాస్ ప్లాంట్ ఏర్పాటు చేశామని వివరించారు. సెంట్రల్ కంట్రోల్ రూమ్ ద్వారా స్మార్ట్ కిచెన్ విధానాన్ని పర్యవేక్షిస్తున్నామన్నారు. కడపలో ఐదు స్మార్ట్ కిచెన్లున్నాయని తెలిపారు. స్మార్ట్ కిచెన్ విధానంలో మోడరన్ కిచెన్ ఏర్పాటు చేసి వ్యక్తిగత పరిశుభ్రత ఉండేలా చూస్తున్నామన్నారు. వంట కార్మికులకు డ్రెస్ కోడ్ ఏర్పాటు చేసి సిసి కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. 10 ఎండియు వాహనాల ద్వారా పాఠశాలలకు మధ్యాహ్న భోజనం సరఫరా చేస్తున్నామని చెప్పారు. ఐఎస్ఒ 9001 సర్టిఫికేషన్, ఎఫ్ఎస్ఎస్ఎఐ సర్టిఫికేషన్‌తో పాటు రెగ్యులర్‌గా ఫుడ్ క్వాలిటీ కంట్రోల్‌ను పరిశీలిస్తున్నామన్నారు. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను వినియోగిస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా 33 స్మార్ట్ కిచెన్లు ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు.



కలెక్టర్ల సమావేశంలో కలెక్టర్ శ్రీధర్, ఎస్‌పి నచికేత్ విశ్వనాథ్



కొవ్వొత్తులతో నిరసన తెలియజేస్తున్న ఎల్ఐసి యూనియన్ నాయకులు

విదేశీ బీమా కంపెనీలు వద్దు

ప్రజాశక్తి - కడప అర్బన్

బీమా రంగంలో వందశాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు దేశ ఆర్థిక ప్రయోజనాలకు విరుద్ధమని, ప్రభుత్వ బీమా రంగ పురోగతికి ఆటంకమని ఎల్ఐసి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి రఘునాథరెడ్డి అన్నారు. గురువారం కడప బ్రాంచ్ కార్యాలయం ఎదుట ఎల్ఐసి ఉద్యోగుల సంఘం అవధానం శ్రీనివాస్ అధ్యక్షతన అఖిల పక్ష సంఘాలు కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఇన్సూరెన్స్, బ్యాంకింగ్, లియాఫీ, సిఐటియు, ఇతర ఉద్యోగ, కార్మిక సంఘాల నాయకులు రఘునాథ్ రెడ్డి, మనోహర్, అజీజ్, నారాయణరెడ్డి, లలిత, జగదీశ్వర్ రెడ్డి, సుధీకర్, సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు 74 శాతం ఎఫ్‌డిఐ పరిమితి ఉందని, కానీ ప్రయివేటు ఇన్సూరెన్స్ కంపెనీలు దాన్ని పూర్తిగా ఉపయోగించుకోలేదని అన్నారు. లైఫ్ ఇన్సూరెన్స్ రంగంలో కేవలం 4 కంపెనీలు మాత్రమే 74శాతం పరిమితిని పూర్తిగా వాడుకున్నాయని పేర్కొన్నారు. ఇప్పుడున్న 74శాతం పరిమితి బీమారంగ వృద్ధికి అడ్డు కాదని ఇది నిరూపిస్తుందన్నారు. 100 శాతం ఎఫ్ డి ఐ వస్తే దేశీయ పొదుపులపై విదేశీ కంపెనీల నియంత్రణ పెరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో వివిధ ఉద్యోగ, కార్మిక సంఘాల నాయకులు అక్బర్ బాష, కామనూరు శ్రీనివాసరెడ్డి, వెంకటసుబ్బయ్య, లక్ష్మి దేవి, వారిజాతమ్మ, శ్రీకృష్ణ, ప్రశాంతి, శ్రీనివాసులు, కుమార్, సాదక్ వల్లీ, గౌస్, వెంకట్రామరాజు, నరసింహ రెడ్డి, రామాంజుల్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి పాల్గొన్నారు.



కేసు వివరాలు విల్లడిస్తున్న డిఎస్‌పి వెంకటేశ్వర్లు

కేసు ఛేదనలో 'సోను' పాత్ర కీలకం : డిఎస్‌పి

ప్రజాశక్తి - కడప అర్బన్

కడప నగరం, స్వరాజ్‌నగర్‌లోని ఎన్‌జిఒ ప్లాట్స్, శ్రీరామ నగర్‌కు చెందిన వల్లెపు వెంకటయ్య ఈనెల 11న హత్యకు గురైన కేసు ఛేదనలో పోలీసు జాగిలం సోను కీలక పాత్ర పోషించిందని డిఎస్‌పి వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం డిఎస్‌పి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కేసులో ప్రధాన నిందితుడైన అరుణ్ మృతుడు వెంకటయ్య చిన్ననాటి స్నేహితులని చెప్పారు. ఆర్థిక లావాదేవీలతో గొడవ పడ్డారని పేర్కొన్నారు. దీంతో కక్షపెంచుకున్న నిందితుడు అరుణ్ కుమార్, మృతుడు వెంకటయ్యకు మాయమాటలు చెప్పి, మద్యం తాపించి అతన్ని సిమెంట్ దిమ్మెతో తల పగలగొట్టి చంపారని తెలిపారు. ఈ సంఘటన పైన మృతుడి తల్లి వల్లెపు సుబ్బమ్మ ఇచ్చిన పిర్యాదు మేరకు ఈనెల 12న రిమ్స్ పోలీస్ స్టేషన్‌లో సిఐ బి.రామకృష్ణారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారని చెప్పారు. కేసు దర్యాప్తులో భాగంగా ఫోరెన్సిక్ నిపుణులు, క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ సహకారంతో సంఘటనా స్థలంలో కీలక ఆధారాలు సేకరించినట్లు పేర్కొన్నారు. హత్య చేసిన నిందితుని గుర్తుంచుటలో 'సోను' అనే జాగిలం ముఖ్య పాత్ర పోషించింది తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు అరుణ్‌కుమార్ అతని బంధువు అయిన బాలుడు విఆర్ఒ సహకారం కోరి రిమ్స్ పోలీస్‌ల ఎదుట లొంగిపోయినారని వివరించారు. రిమ్స్ పోలీస్ స్టేషన్ సిఐ రామకృష్ణారెడ్డి ప్రధాన నిందితుడు అరుణ్‌ను కోర్టులో హాజరు పరచగా, అతనిని రిమాండ్‌కు ఆదేశించారని తెలిపారు. బాలుడిని జువైనల్ హోంకు పంపినట్లు చెప్పారు. ఈ హత్యకు సంబంధించిన కీలక ఆధారాలు (మొబైల్ ఫోన్లు, ఫొటోలు, వీడియోలు) సేకరించి, వాటిని ఫోరెన్సిక్ పరీక్షల కోసం పంపించినట్లు పేర్కొన్నారు. సమావేశంలో రిమ్స్ పోలీస్ స్టేషన్ సిఐ రామకృష్ణారెడ్డి, ఎస్ఐ సుభాష్ చంద్రబోస్ పాల్గొన్నారు.

జగన్‌ను కలిసిన తౌహీద్‌ఖాన్

ప్రజాశక్తి - కడప అర్బన్

మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డిని వైసిపి ఆర్‌టిఐ నగర అధ్యక్షులు పఠాన్. తౌహిద్‌ఖాన్ గురువారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మర్యా దపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా తౌహిద్ ఖాన్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఆర్‌టిఐ నగర అధ్యక్షుడిగా నియమించడం పట్ల జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మూడేళ్లు ఓపిక పడితే మంచి రోజులు వస్తాయని, పార్టీ కోసం మరింత కష్టపడి పని చేయాలని, ప్రజల పడుతున్న కష్టాలను తెలుసుకుని వారి తరపున మనం పోరాటం చేయాల్సిన అవసరం ఉందని జగన్ తెలిపినట్లు చెప్పారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు అధికారంలోకి వచ్చిన తర్వాత తగిన గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన కడప ఎంపీ అవినాష్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, మాజీ మేయర్ సురేష్ బాబు కి తౌహిద్ ఖాన్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే జగన్‌కు ముందస్తు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.



జగన్‌ను సన్మానిస్తున్న తౌహిద్‌ఖాన్

తొలగించిన పారిశుధ్య కార్మికులను

విధుల్లోకి తీసుకోవాలి

- ఎమ్మెల్యేకు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ వినతి

ప్రజాశక్తి - కడప అర్బన్



కార్మిక నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

రిమ్స్ ప్రారంభం నుంచి పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను, సూపర్‌వైజర్లను తొలగించడం దుర్మార్గమని, వారిని వెంటనే విధుల్లోకి తీసుకునేలా చర్యలు తీసుకోవాలని కడప ఎమ్మెల్యే మాధవికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, నగర్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రారెడ్డి, వెంకటసుబ్బయ్య, ఆప్కాస్ జిల్లా అధ్యక్షుడు పవన్ విన్నవించారు. గురువారం వారు ఆమెకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విరమణ వయసు 62 సంవత్సరాల నుంచి ఇంకా పెంచాలనే ఆలోచనలో ఉన్నట్టు ప్రకటించారని గుర్తు చేశారు. కాంట్రాక్టర్ మాత్రం 50 సంవత్సరాల లోపు ఉన్నవారిని తీసేయాలని చెప్పడం దుర్మార్గమని తెలిపారు. విద్యా అర్హత పేరుతో సూపర్‌వైజర్లను రోడ్లమీద నెట్టయడం సరి కాదని తెలిపారు. అందుకు సమానమైన ఉద్యోగం కల్పించాలని కోరారు. కొత్త నిబంధనల ప్రకారం రూ.18,600 ఇవ్వాల్సి ఉండగా కొందరికి రూ.13,000, మరికొందరికి రూ.13,500 తగ్గించి వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పిఎఫ్, ఇఎస్ఐ పోను రూ.13,960 ఇవ్వాలన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా కట్టడం లేదని తెలిపారు. డిక్లరేషన్ పేరుతో సంతకం పెట్టినటువంటి వారికి మాత్రమే వేతనాలు వేయడం లేబర్ యాక్ట్‌కు పూర్తిగా భిన్నమైందని పేర్కొన్నారు. ఇలాంటి కాంట్రాక్టర్‌పై కఠినంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా పద్మావతి హాస్పిటల్ ఫెసిలిటీ మేనేజ్మెంట్ సర్వీస్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే రిమ్స్‌లో పనిచేసే కార్మికులను ఎవరినీ తొలగించకుండా చూస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రమణారెడ్డి, మహేష్, హరి, వెంకటసుబ్బయ్య, నాగేంద్ర, విజయ, అన్నమ్మ రాజమ్మ, పెంచలమ్మ, ఉదయ్, విజయ్, పెద్ద సంఖ్యలో జిజిహెచ్‌లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

ఆల్మాస్‌పేట-1 సబ్ పోస్టాఫీసు విలీనం ఆపాలి

- ముస్లిం సమైక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు సలావుద్దీన్

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని ఆల్మాస్‌పేట టౌన్ సబ్‌పోస్టాఫీసును హెడ్ పోస్ట్ ఆఫీస్‌లో విలీనం చేయనున్న నిర్ణయం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని సంఘ సేవకులు, ముస్లిం సమైక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ సలావుద్దీన్ ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా ఆల్మాస్‌పేట టౌన్ సబ్ పోస్టాఫీసు ద్వారా అగాడి, సాయిపేట, వక్కలపేట, యానాది కాలనీ, బెల్లంమండి వీధి, పెద్దదర్గా సమీప ప్రాంతాలు, చుట్టుపక్కల ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు విస్తృతంగా పోస్టల్ సేవలు పొందుతున్నారని పేర్కొన్నారు. ఈ పోస్టాఫీస్ పరిధిలో రికరింగ్ డిపాజిట్, సేవింగ్స్ బ్యాంక్, సుకన్య సమృద్ధి ఖాతాలు, నెలసరి ఆదాయ పథకాలు, కిసాన్ వికాస్ పత్రాలు, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లు, సీనియర్ సిటిజన్ సేవింగ్స్ ఖాతాలు, టైమ్ డిపాజిట్ ఖాతాలు, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలు కలిపి మొత్తం సుమారు 4,952 ఖాతాలు కొనసాగుతున్నట్లు తెలిపారు. పోస్టాఫీసును తొలగించి కడప వన్ టౌన్ హెడ్ పోస్ట్ ఆఫీస్‌లో విలీనం చేస్తే ఖాతాదారులు పెద్ద ఎత్తున ఇబ్బందులు పడాల్సి వస్తుందని చెప్పారు. కడప వన్ టౌన్ హెడ్ పోస్ట్ ఆఫీస్ నుంచి వినాయక నగర్, బిల్టప్ వరకు ఎలాంటి పోస్టాఫీస్ లేకపోవడంతో ఆల్మాస్‌పేట టౌన్ సబ్ పోస్టాఫీసు ఒక్కటే ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉన్న పోస్టల్ కేంద్రంగా ఉందని వివరించారు. హెడ్ పోస్ట్ ఆఫీస్ దూరంగా ఉండటంతో మహిళలు, వృద్ధులు అక్కడికి వెళ్లడం చాలా కష్టమవుతుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆల్మాస్‌పేట టౌన్ పోస్టాఫీసును యథాతథంగా కొనసాగించేలా కలెక్టర్ తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.



మాట్లాడుతున్న సలావుద్దీన్

అనాథాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి -కాశినాయన : మండలంలోని శంఖవరం గ్రామం పచ్చినీళ్ల దేవరాజ్ 36 వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు కరుణాకర్ కుటుంబం మండల పరిధిలోని సగిలేరు ఒడ్డున ఉన్న వివేకానంద ఆశ్రమంలో తన కుమార్తె పచ్చినీళ్ళ వేదాన్షిక పద్మ చేతులు మీదుగా వృద్ధుల కు గురువారం ఉదయం అల్పాహార విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ తన తండ్రిని జ్ఞాపకం చేసుకుంటూ ఆశ్రమంలో కుటుంబంతో కలిసి గడపటం సంతృప్తి ఇస్తుందన్నారు. ఈ అవకాశం కల్పించిన ఆశ్రమం నిర్వాహకుడు పాపిజెన్ని రామకృష్ణారెడ్డికి, సతీమణి తులసమ్మకు పచ్చినీళ్ళ కుటుంబం తరుపున కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయుడు చంద్ర శేఖర్ ఆచారిని ఘనంగా సన్మానించారు.

అపోహలు నమ్మవద్దు

ప్రజాశక్తి - గోపవరం : బద్వేల్ మండలం తిప్పనపల్లె దళితవాడలో గురువారం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తొట్టిగారిపల్లె వైద్యాధికారి రాజేష్ కుమార్ తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహలు నమ్మవద్దని, ప్రభుత్వం ద్వారా నాణ్యమైన వైద్యం అందిస్తున్నామని ఆయన అన్నారు. వైద్య సిబ్బంది బుధవారం రాత్రి నుంచే లార్వా నివారణ, జ్వరాలపై ఇంటింటి సర్వే నిర్వహించి ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. సర్వేలో పైపు లీకేజీలు, డ్రెయినేజీ సమస్యలను గుర్తించి సచివాలయ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లారు. ప్రతి వీధిలో తడి ప్రదేశాల్లో యాంటీ లార్వా మందులు, నీటి కుంటల్లో ఆయిల్ బాల్స్ వేసి, బ్లీచింగ్ పౌడర్ చల్లారు. గత అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్, బెడ్ రిడెన్ రోగుల మృతి సంభవించిందని వైద్యులు తెలిపారు. అనారోగ్యంగా ఉంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని సూచించారు. వైద్య సిబ్బంది అవసరమైతే 24 గంటలు సేవలందిస్తున్నారని తెలిపారు.

మగ బిడ్డకు జన్మనిచ్చిన బాలిక

ప్రజాశక్తి-వేంపల్లె : వేంపల్లెకు చెందిన క్రిష్టియన్ కాలనీకి చెందిన బాలిక బిడ్డకు జన్మను ఇచ్చింది. ఈ ఘటన గురువారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిసిన సమాచారం మేరకు.. వేంపల్లెలోని క్రిష్టియన్ కాలనీకి చెందిన 14 సంవత్సరాల బాలిక తండ్రి మరణించాడు. తల్లి రెండవ వివాహం చేసుకొని వెళ్లి పోయింది. బాలిక వేంపల్లెలోనే అవ్వ దగ్గర ఉంది. స్థానిక జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో 9వ తరగతి విద్యా భ్యాసం చేస్తోంది. ఈ క్రమంలో వేరే అబ్బాయితో శారీరకంగా కలడంతో గర్భం దాల్చింది. కుటుంబ సభ్యులు గోప్యంగా విషయాన్ని ఉంచారు. 4 నెలలు నుండి పాఠశాలకు పంపకుండా ఇంట్లోనే ప్రసవం చేయించాలని ప్రయత్నాలు చేశారు. బాలికకు బుధవారం పురిటి నొప్పులు రావడంతో ప్రసవం వీలుకాక బాలిక పరిస్థితి విషమించడంతో పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షలు చేసి పండంటి బిడ్డకు బాలిక జన్మనిచ్చింది. ఈ ఘటన బయట పడడంతో పోలీసులు, ఐసిడిఎస్ అధికారులు విచారణ చేస్తున్నారు. అదే కాలనీకి చెందిన యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

నేడు ఐటిఐ గాంధీ విగ్రహం వద్ద నిరసన

సిపిఎం జిల్లా, నగర కార్యదర్శులు చంద్రశేఖర్, రామమోహన్ వెల్లడి

ప్రజాశక్తి - కడప అర్బన్: కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ చట్ట స్ఫూర్తిని దెబ్బతీస్తూ చేస్తున్న మార్పులకు నిరసనగా ఈనెల 19న పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కడప నగరంలోని ఐటిఐ వద్ద ఉన్న గాంధీ విగ్రహం ఎదుట చేపట్టే నిరసనను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్, నగర కార్యదర్శి ఎ.రామమోహన్ పిలుపునిచ్చారు. గురువారం నగరంలోని సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధిని హక్కుగా ఎత్తేసి ప్రభుత్వ దయాదాక్షిణ్యాలపై ఆధారపడే పథకంగా మార్చేశారని విమర్శించారు. ఎక్కడన్నా పని ఉంటే ఉపాధి పథకం వర్తిస్తుందని లేకుంటే లేదన్నారు. ఉపాధిహామీ చట్టం అమలుకు ఇప్పటిదాకా కేంద్రం 90 శాతం, రాష్ట్రం 10 శాతం ఖర్చు చేస్తున్నాయన్నారు. దానిని మార్పు చేస్తూ కేంద్రం 60 శాతం మాత్రమే కేటాయిస్తుందని, మిగిలినది రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని మార్పు చేస్తున్నారన్నారు. ఇది నష్టదాయకమన్నారు. 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచినట్లు ప్రభుత్వం చెబుతున్నా దీనికి తగ్గ నిధులు పెంచడానికి గ్యారెంటీ లేదన్నారు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టంగా ఉన్న ఈ పథకం పేరును జీరామ్‌జీ అనే పేరు వచ్చేలా మార్చి, మతం రంగు పులిమేప్రయత్నం చేశారన్నారు. పనిచేసే చోట్ల ప్రమాదాలు జరిగినా, కనీస సౌకర్యాలు లేకున్నా, వేతనాలు ఆలస్యం అయినా రాష్ట్ర ప్రభుత్వాలదే బాధ్యత అని కేంద్ర ప్రభుత్వం తప్పు కుంటున్నదన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 19న ఉదయం 10 గంటలకు ఐటిఐ సర్కిల్ వద్ద ఉన్న గాంధీ విగ్రహం దగ్గర జరిగే నిరసన కార్యక్రమంలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రి గారూ.. నిరుద్యోగ భృతి ఎప్పుడు? : పిసిసి

ప్రజాశక్తి - బద్వేలు : నిరుద్యోగ భృ తి హామీని ఎప్పటి నుం డి అమలు చేస్తారని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి ముఖ్య మంత్రిని సూటిగా ప్రశ్నించారు. గురువారం బద్వేల్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే 20 లక్షల ఉద్యోగాలు నిరుద్యోగ యువతకు కల్పిస్తామని, ఉద్యోగం వచ్చినంతవరకు నెలకు రూ. 3 వేల చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని కూటమి పార్టీలు ఎన్నికల సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చాయి. సూపర్ సిక్స్ హామీలలో ఇది ప్రధానమైన హామీ అన్నారు. యువత ఈ హామీని నమ్మి కూటమి పార్టీలకు ఓటు వేశారు. గత ఎన్నికల్లో కూటమి పార్టీలు అధికారంలోకి రావడానికి నిరుద్యోగభృతి ప్రధానమైన కారణమని చెప్పారు. కానీ దురదృష్టవశాత్తు అధికారంలోకి వచ్చి 18 నెలలు అయినప్పటికీ ఇంతవరకు ఈ హామీ అమలు కాలేదని వాపోయారు. రూ. 3 వేలు కాదు కదా మూడు పైసలు కూడా ఇవ్వలేదని వాపోయారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రగుడి అచ్యుతరాజు, కాంగ్రెస్ పార్టీ బద్వేలు పట్టణ శాఖ అధ్యక్షులు పగడాల నరసింహులు, బద్వేలు గ్రామీణ మండల శాఖ అధ్యక్షుడు అంబవరం సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం బద్వేల్‌కు చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు బుడిగి రామసుబ్బారెడ్డి ఇటీవల తిరుపతిలో గుండెకు శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటికి వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న తులసి రెడ్డి గురువారం బద్వేల్‌లో బుడిగి రామసుబ్బారెడ్డిని పరామర్శించారు .ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

అప్పులు చేయడంలో ఆస్కార్ అవార్డు ఇవ్వాలి

ఖాజీపేట : కూటమి పాలనలో రాష్ట్రం అప్పులపాలైందని, ఇందులో ఆ ప్రభుత్వానికి ఆస్కార్ అవార్డు ఇవ్వాల్సిందేనని పిసిసి అధికార ప్రతినిది డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. గురువారం ఖాజీపేటలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ18 నెలల కాలంలో చంద్రబాబు నేతృత్వంలో రూ.రెండు లక్షల 65 వేల కోట్ల అప్పుచేసి ఆల్ టైం రికార్డ్ సాధించిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ ఫయాజ, ఎంపీటీసీ కరీమునిషా, హాజీగౌస్, రమణ, అమర్నాథ్‌రెడ్డి, ఉత్తన్న, బండారు వెంకటేశు, చిన్నకోట్ల నాగరాజు, నామా వినయ్ పాల్గొన్నారు.

13వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

ప్రజాశక్తి - ఒంటిమిట్ట : రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా ఒంటిమిట్టను కడపలోనే ఉంచాలంటూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం 13వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలు రోజురోజుకూ ఉధృతం అవుతున్నప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి హామీ రావడం లేదని ప్రజలు ఆందోళనకు గురవుతున్నారని, శనివారం నుంచి ఉద్యమం తీవ్రం చేస్తామని ఆందోళనకారులు పేర్కొన్నారు. నిరాహార దీక్షలో జెఎసి నాయకులు బోడిచెర్ల శీను, బోడిచెర్ల మల్లి, కొత్త మాధవరానికిచెందిన జెఎసి నాయకులు రామదాసు, పాటూరు గంగిరెడ్డి, కట్ట యానాదయ్య, బొబ్బిలి రాయుడు పాల్గొన్నారు.

ఎసిబి డిఎస్‌పిగా సీతారామారావు

- లంచం అడిగితే నా దృష్టికి తీసుకురావాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

ఉమ్మడి కడప జిల్లాలో ఎక్కడైనా అధికారులు లంచం అడిగితే తన దృష్టికి తీసుకుని రావాలని ప్రజలకు ఎసిబి డిఎస్‌పి సీతారామరావు సూచించారు. కడప రేంజ్ అవినీతి నిరోధక శాఖ నూతన డిఎస్‌పిగా సీతారామారావు గురువారం బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా కడప నగరం కో-ఆపరేటివ్ కాలనీలోని ఎసిబి కార్యాలయంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. శ్రీకాకుళం జిల్లాలో ఎస్‌బి డిఎస్‌పిగా ఉన్న ఆయన్ను ప్రభుత్వం కడపకు ఎసిబి డిఎస్‌పిగా బదిలీ చేసింది. ఆయన తిరుమల లడ్డు కల్తీ నెయ్యి వ్యవహారంలో సిట్ డిఎస్‌పిగా వ్యవహరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడైనా అధికారులు ప్రజలను లంచం కోసం వేధిస్తుంటే నేరుగా తన నెంబర్‌కు సంప్రదించాలని, లేకుంటే కడపలోని ఎసిబి కార్యాలయానికి వచ్చి ఫిర్యాదు చేయవచ్చని భరోసా కల్పించారు. లంచం ఇవ్వడం, తీసుకోవడం రెండూ నేరమే అని ఎసిబి ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో విస్తృతంగా ప్రజలకు అవగాహన వచ్చేలా కార్యక్రమాలు నిర్వహిస్తామని డిఎస్‌పి పేర్కొన్నారు.



మీడియాతో మాట్లాడుతన్న డిఎస్‌పి

ఇంధన పరిరక్షణ పోటీల్లో కడప, తిరుపతి విజేతలు

ప్రజాశక్తి - కడప : ఇంధన పరిరక్షణ వారోత్సవాల్లో భాగంగా ఎపిఎస్‌పి డిసిఎల్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్, వక్తృత్వ పోటీల్లో తిరుపతి, కడప విద్యార్థులు విజేతలుగా నిలిచారని ఎపిఎస్‌పి డిసిఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. ఎపిఎస్‌పిడిసిఎల్ పరిధిలోని తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో 8, 9, 10వ తరగతి విద్యార్థులకు ఇంధన పరిరక్షణ అంశంపై జిల్లా స్థాయిల్లో క్విజ్, వక్తృత్వపు పోటీలను బుధవారం సాయంత్రం ఫైనల్ రౌండ్ పోటీలను నిర్వహించారు. క్విజ్ పోటీల్లో కడప జిల్లా నుంచి జి.వి.వి. నాగిరెడ్డి, (10వ తరగతి, ఏపీ మోడల్ స్కూల్, ఖాజీపేట), ఇ. నాగ రిషిత (10వ తరగతి ఎపి మోడల్ స్కూల్, ఖాజీపేట), వై. ప్రణీత్ రెడ్డి (9వ తరగతి, ఎస్‌పిసిఎం మున్సిపల్ హై స్కూల్, రామేశ్వరం, ప్రొద్దటూరు), వి. వైష్ణవి (9 వ తరగతి, వై వి ఎస్ మున్సిపల్ హై స్కూల్, ప్రొద్దటూరు) బృందం విజేతగా నిలిచింది. ఇక ఎస్. అఫీఫా ఫిర్దొజ్ (9వ తరగతి), ఎంసీ సాయికిరణ్ (9వ తరగతి), పి సమీరా భాను (9వ తరగతి), కె ప్రణీత సాయి శ్రీ యాదవ్ (8వ తరగతి), రవీంద్ర విద్యానికేతన్ కర్నూలు బృందం ద్వితీయ స్థానంలో నిలిచింది. అలాగే పి. ధాత్రి సాయి (9వ తరగతి) కే. మోక్షిత (9వ తరగతి, జిల్లా పరిషత్ హై స్కూల్, వరిగొండ), జి. రూపిక (9వ తరగతి) ఎస్కే సనీలా (9వ తరగతి, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల కావలి) బృందం తృతీయ స్థానంలో నిలిచింది. విజేతలను సిఎండి శివశంకర్ లోతేటి ప్రత్యేకంగా అభినందించారు. ఈనెల 21న విజేతలకు బహుమతుల ప్రదానం చేస్తామని చెప్పారు.

వైద్య సేవల్లో జిల్లాకు మొదటి స్థానం

ప్రజాశక్తి - కడప అర్బన్ : కలెక్టర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ సూచనలు, సలహాలతో ప్రతి నెలా ప్రగతి నివేదికలో భాగంగా నవంబర్ నాటికి ప్రజలకు మెరుగైన, సరైన సమయంలో వైద్య ఆరోగ్య సేవలు అందించడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే కడప జిల్లా ర్యాంకింగ్‌లో మొదటి స్థానం దక్కించుకుందని ఇన్‌ఛార్జి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఉమా మహేశ్వర కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల, పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులందరికి, పారామెడికల్ వైద్య సిబ్బందికి అభినందనలు తెలిపారు.

విభిన్న ప్రతిభావంతులను ఆదరించాలి

ప్రజాశక్తి-కలసపాడు

విభిన్న ప్రతిభావంతులను ఆదరించి వారి సర్వతోముఖాభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధికారులు కలసికట్టుగా పనిచేయాలని ఎంఇఒ పి.ఎం.ప్రేమ్ సాగర్, ఎస్‌టియు నాయకులు పి.రమణారెడ్డి పేర్కొన్నారు. స్థానిక భవితకేంద్రంలో నిర్వహించిన ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం విభిన్నప్రతిభావంతుల కోసం ఎన్నో రకాల పథకాలు, కార్యక్రమాలు, ప్రోత్సాహకాలు కల్పిస్తుందని చెప్పారు. తల్లిదండ్రులు వాటన్నింటినీ సద్వినియోగ చేసుకోవాలన్నారు. విభిన్న ప్రతిభావంతుల పిల్లలను శారీరకంగానూ,మానసికంగానూ అభివృద్ధి చేయాలనే సదుద్దేశంతో ఏర్పాటుచేసిన భవిత కేంద్రాలకు వీలైనంత పిల్లలను ఎక్కువగా పంపాలన్నారు. ఐఆర్‌టిలు రాజారెడ్డి, జీవన్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల పిల్లల కోసం తమ వంతు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. తల్లిదండ్రులు మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమకు సహకరించాలని కోరారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు.



మాట్లాడుతున్న ఎంఇఒ

డాక్టర్ వైద్యనాథ్‌కు ఘన సన్మానం

ప్రజాశక్తి - వేంపల్లె


డాక్టర్ వైద్యనాథ్‌ను సన్మానిస్తున్న నాగేంద్ర

వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులుగా పనిచేస్తున్న వేమవరం వైద్యనాథ్‌ను గురువారం ఘనంగా సత్కరించారు. ఆయనను ప్రజా సంకల్ప వేదిక అవినీతి నిరోధక వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు రంగ సాయిరెడ్డి ఆదేశాల మేరకు ప్రకటించారు. ఈ సం దర్భంగా బిఎన్ఆర్ డ్రైవింగ్ స్కూల్ కరస్పాండెంట్ నాగేంద్ర ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు వైద్యనాథ్‌ను సత్కరించారు. అనంతరం నాగేంద్ర మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి లేకుండా చేసి, ప్రజలను చైతన్య వంతులను చేయాలని కోరారు. బిఎన్ఆర్ డ్రైవింగ్ కళాశాల సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

నారా లోకేష్‌కు రుణపడి ఉంటాం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్


జిల్లా గ్రంథాలయ చైర్మన్ భానుప్రకాష్

దశాబ్దాల కాలంగా పరిష్కారంకాని ప్రయివేట్ విద్యాసంస్థలకు అత్యంత ఆర్థిక భారంగా తయారైన ఫైర్ సంబంధించిన నిరభ్యంతర సర్టిఫికెట్ విషయంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చరిత్రలో నిలిచిపోయే నిర్ణయం తీసుకున్నారని కడప జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దాసరి భాను ప్రకాష్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాఠశాల బిల్డింగ్ గతంలో అయితే ప్రతి ఏడాది ఫైర్ డిపార్ట్మెంట్ నుంచి మొదటి అంతస్తు వరకు అనుమతి తీసుకోవాల్సి ఉండేది. ఇది చాలామంది నిరుద్యోగ యాజమాన్యాలకు చాలా భారంగా ఉండేదన్నారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ చొరవతో 30 మీటర్ల ఎత్తులోపు ఉన్న పాఠశాల భవన నిర్మాణాలకు సంబంధించి ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఫైర్ డిపార్ట్మెంట్ నుంచి నిరభ్యంతర సర్టిఫికెట్ తీసుకునే వెసులుబాటు కల్పించారని తెలిపారు.


బిఎస్ రమణారెడ్డి

వేంపల్లె : ప్రయివేటు విద్యా సంస్థలకు అగ్నిమాపకశాఖ ఇచ్చే ఎన్ఓసి కాల పరిమితిని అయిదేళ్లకు పెంచడం హర్షణీయమని గుర్తింపు పొందిన ప్రయివేటు పాఠశాలల యాజ మాన్య సంఘం జిల్లా అధ్యక్షుడు బిఎస్ రమణారెడ్డి తెలిపారు. ప్రయివేటు విద్యాసంస్థలకు అగ్నిమాపక శాఖ ఇచ్చే నిరభ్యంతర పత్ర వ్యవధిని ఏడాది నుంచి అయిదేళ్లకు పెంచుతూ జిఒ 178ని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం సంతోషకరమన్నారు. జిఒ విడుదలకు కృషి చేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్సీలు భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి, కంచర్ల శ్రీకాంత్, వేపాడ చిరంజీవి, ఆలపాటి రాజేంద్రప్రసాద్, రాజశేఖర్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.


అన్నదానం చేస్తున్న పెద్ద గంగిరెడ్డి కుటుంబ సభ్యులు

అమ్మ శరణాలయంలో అన్నదానం

ప్రజాశక్తి - వేంపల్లె

రాజీవ్‌నగర్ కాలనీలో ఉన్న అమ్మ శరణాలయంలో వృద్ధులకు గురువారం దాతలు అన్నదానం చేపట్టారు. సింహాద్రిపురం మండలం కాంపల్లె గ్రామానికి చెందిన మల్లంగి పెద్ద గంగిరెడ్డి నాల్గవ వర్థంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు అన్నదానం, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పెద్ద గంగిరెడ్డి భార్య బయమ్మ, కుటుంబ సభ్యులు, ఆశ్రమ నిర్వాహకుడు వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.


రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న డిఆర్ఒ విశ్వేశ్వర నాయుడు

రక్తదానం చేసి ప్రాణదాతలు కండి

ప్రజాశక్తి - వేంపల్లె

ప్రాణప్రాయంలో ఉన్న వారిని రక్షించేందుకు రక్తదానం ఎంతో ఉపయోగపడుతుందని, రక్తదానం చేసి ప్రాణదాతలు కండని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా స్పెషల్ ఆఫీసర్, కడప డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు పేర్కొన్నారు. గురువారం స్థానిక వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యూత్ రెడ్‌క్రాస్, ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కళాశాల విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పదన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం ఉపయోగ పడుతుందన్నారు. 25మంది విద్యార్థులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో యూత్ రెడ్ క్రాస్ సొసైటీ కో-ఆర్డినేటర్ డాక్టర్ సుధాకర్, ప్రిన్సిపల్ నాగేంద్ర, జిల్లా కో-ఆర్డినేటర్ పి.సుధాకర్, మెడికల్ ఆఫీసర్ ఎస్రా బేగం, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సతీష్, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్స్ డాక్టర్ ఓబుల్ రెడ్డి, డాక్టర్ మల్లేశ్వరమ్మ, డాక్టర్ గంగాధర్, డాక్టర్ నాగలక్ష్మిదేవి, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ మాధవరావు, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, టివి అరవింద్, షఫీద్దీన్, రాజారెడ్డి, రేష్మ, ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

'పల్స్ పోలియో'ను విజయవంతం చేయాలి


గోడ పత్రికలను ఆవిష్కరిస్తున్న ఎంపిడిఒ కుళాయమ్మ, వైద్య సిబ్బంది

ప్రజాశక్తి - వేంపల్లె

ఈనెల 21న చేపట్టే పల్స్ పోలియో కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో విజయవంతం చేయాలని ఎంపిడిఒ కుళాయమ్మ కోరారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పల్స్ పోలియో చుక్కలకు చెందిన గోడ పత్రికలను ఆయా శాఖల అధికారులతో కలిసి ఎంపిడిఒ ఆవిష్కరించారు. టాస్క్‌ఫోర్స్‌కు చెందిన వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, అంగన్వాడీ అధికారులతో కలిసి పల్స్ పోలియో కార్యక్రమంపై చర్చించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదన్నారు. మండల వ్యాప్తంగా 51 పోలియో బూత్‌లను ఏర్పాటు చేశామన్నారు. అయిదేళ్లలోపు ఉన్న 5,345 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని లక్ష్యం పెట్టుకున్నట్లు తెలిపారు. వంద శాతం పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంఇఒ వెంకటరామిరెడ్డి, ఐసీడీఎస్ సిడిపిఒ సునీత, సూపరవైజర్ స్వర్ణలత, సుభద్ర, ఆరోగ్య శాఖ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నిహారిక, సిహెచ్ఒ వెంకటరత్నం, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ షఫీ వున్నిసా బేగం, హెల్త్ సూపర్‌వైజర్ అరుణ దేవి, అంకయ్య, బసయ్య, ఫయాజ్ పాల్గొన్నారు.

చాపాడు (మైదుకూరు) : అయిదేళ్లలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు తప్పక వేయించాలని ఎంపిడిఒ శ్రీధర్ నాయుడు, మున్సిపల్ కమిషనర్ రంగస్వామి తెలిపారు. తమ కార్యాలయ ఆవరణలో గురువారం వారు పల్స్ పోలియో అవగాహన గోడపత్రాలను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో తహశీల్దార్ రాజసింహ నరేంద్ర, హెల్త్ సూపర్వైజర్లు డి.వెంకటేశ్వర్లు, టి.ప్రసాద్, మున్సిపల్ ఏఈ నిరంజన్‌రెడ్డి, గంజికుంట సర్పంచ్ జయభారత్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ కె.రమేష్, మున్సిపల్, ఎంపీడీఓ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.


పల్స్ పోలియో బ్యానర్‌ను ఆవిష్కరిస్తున్న అధికారులు

'ఉపాధి' పేరు మార్చడం దుర్మార్గం : సిపిఎం

ప్రజాశక్తి - జమ్మలమడుగు


మాట్లాడుతున్న సిపిఎం నాయకులు ఏసుదాసు

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి, తలలేని మొండెంలా తయారు చేస్తూ పేరు మార్చడం అత్యంత దుర్మార్గమని సిపిఎం పట్టణ కార్యదర్శి గోపాల్‌దాస్ ఏసు దాస్ పేర్కొన్నారు. స్థానిక ఎన్జీవో కార్యాలయంలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఎందుకు రద్దు చేస్తున్నారని ప్రశ్నించారు. ఇప్పటికే సగటున 50 రోజులకు మించి ఉపాధి పనులు కల్పించలేని స్థితిలో కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలున్నాయని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలను నివా రించలేక పోతున్నారని తెలిపారు. వలసల నివారణకు ఉపాధి హామీ పనులు 200 రోజులు కల్పించాలని, నేటి ధరలకు అనుగుణంగా రూ.600 వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. పనులను నాలుగు రకాలుగా విభజించి రూ.కోట్ల పనులకు యంత్రాలు, కాంట్రాక్టర్లు కోసమే తీసుకొస్తున్నారన్నారు. పాత పద్ధతిలోనే మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కొనసాగాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు ఏ.వినయ్ కుమార్, నరేంద్ర పాల్గొన్నారు.

5 నుంచి జాతీయ బాలికల వాలీబాల్ టోర్నమెంట్

ప్రజాశక్తి - జమ్మలమడుగు

వచ్చే ఏడాది జనవరి 5నుంచి 9వ తేదీ వరకు నిర్వహించు 69వ ఎస్‌జిఎఫ్ అండర్-14 బాలికల నేషనల్ వాలీబాల్ టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని స్టేట్ స్కూల్ గేమ్స్ సెక్రటరీ జి.భానుమూర్తి రాజు కోరారు. స్థానిక రోటరీక్లబ్‌లో గురువారం వాలీబాల్ పోటీల గోడపత్రాలను విడుదల చేశారు. జమ్మలమడుగు ప్రభు త్వ బాలికల జూనియర్ కళాశాలలో వాలీబాల్ గేమ్స్ నిర్వహిస్తు న్నా మన్నారు. ఆ మేరకు 17 కమిటీలు వేశామన్నారు. ఒక్కో కమిటీకి ఒక్కో బాధ్యతను అప్పగించామన్నారు. సక్రమంగా నిర్వర్తించి రాష్ట్రానికి, జిల్లాకు మంచి పేరు తేవాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి క్రీడలకు మంచి సహకారం అందిస్తున్నారన్నారు. ఆయన సేవలను, ఆలో చనలు ఉప యోగించుకొని విజయవంతం చేయాలని కోరారు. దాదాపు 34 జట్లు వస్తా యని, వారందరికీ వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకు న్నామన్నారు. ఎన్నడూ జరగని విధంగా ఏర్పాట్లు ఉండాలని సూచించారు. హెడ్మాస్టర్ బి.శ్రీనివాసులరెడ్డి, ఎంఈఓలు మోహన్ రమేష్, చంద్ర శేఖర్‌రావు, చౌడయ్య, ప్రసాద్, జిల్లా ఎస్‌జిఎఫ్ సెక్రటరీ శ్రీకాంత్‌రెడ్డి, చంద్రావతి, జిల్లా వ్యాయామ సంఘం అధ్యక్షుడు బి.శివశంకర్‌రెడ్డి, పీడీ పివివి ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

కరస్పాండెంట్ మేడా ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ కవలల ప్రత్యేక దినోత్సవాన్ని గౌరవించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. 9 జంటల కవలల పిల్లలను ఆవోపా అధ్యక్షుడు బైరిశెట్టి వెంకటసునీల్ కుమార్, ఉపాధ్యాయుడు మార్కయ్య చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, కవలల పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి క్రాస్ కంట్రీ పోటీలు విజయవంతం

ప్రొద్దుటూరు : భాషా అథ్లెటిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక పివిఆర్ ఉన్నత పాఠశాల సమీపంలో బాలురకు, బాలికలకు నిర్వహించిన జిల్లాస్థాయి క్రాస్ కంట్రీ పోటీలు విజయవంతం అయ్యాయి. ఈ పోటీలలో జిల్లా నలుమూలల నుండి 100 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. గెలుపొందిన క్రీడాకారులకు ప్రశంసాపత్రాలు అందించారు. రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. వీరు ఈనెల 24న కాకినాడ జిల్లా పెద్దా పురంలో జరగబోయే రాష్ట్రస్థాయి క్రాస్ కంట్రీ ఛాంపియన్షిప్ వైయస్సార్ కడప జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారు. ఈ క్రీడల నిర్వహణలో వ్యాయామ సంచాలకులు లక్ష్మీ, రాఘవ, నాగేశ్వరరావు, సంజీవ్, శివ, సీనియర్ క్రీడాకారులు సికిందర్, సలీం, సహకరించారని, వారందరికీ బాషా అథ్లెటిక్స్ ఫౌండేషన్ నిర్వాహకులు అమర్ బాషా, జిల్లా అథ్లెటిక్స్ సంఘం ధన్యవాదాలు తెలిపారు

బదిలీ ఉపాధ్యాయులకు సత్కారం

ప్రజాశక్తి - సింహాద్రిపురం


మండలంలోని చెర్లోపల్లి మోడల్ ప్రైమరీ పాఠశాలలో బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులు మధుసూదన్, మిట్ట నాయక్, అశ్వర్థరెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయుడు పప్పుగారి రామ్మోహన్‌రెడ్డిని గురువారం గ్రామస్తులు, ప్రస్తుత ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. పాఠశాలలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో బదిలీ అయిన ఉపాధ్యాయులు విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ సర్వ సాధారణమన్నారు. వారి సేవలను గుర్తించి సన్మానించడం విధి నిర్వహణలో వారు చేసిన పనితీరుకు నిదర్శనమన్నారు. రిటైర్డ్ ఉపాధ్యాయుడు రామ్మోహన్‌రెడ్డి పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గంగయ్య, పాఠ శాల విద్యా కమిటీ చైర్మన్ మల్లేశ్వర్‌రెడ్డి, హెచ్ఎం ఫణీం ద్రనాథ్, పిఆర్‌టియు నాయ కుడు విశ్వనాథరెడ్డి, ఉపా ధ్యా యులు, గ్రా మస్తులు పాల్గొన్నారు.

భూపేష్ నియామకం పట్ల హర్షం

వేంపల్లె : టిడిపి జిల్లా అధ్యక్షుడుగా భూపేష్‌రెడ్డిని నియమించడం హర్షణీయమని టిడిపి యూత్ నాయకుడు వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. ఆ మేరకు గురువారం ఆయన భూపేష్‌రెడ్డిని కలిసి అభినందనలు తెలిపారు. 2004 నుండి ప్రత్యక్ష రాజకీయాల్లో కొన సాగుతూ అందరి మన్ననలు పొంది జిల్లా అధ్యక్షుడు స్థాయికి ఎదగడం సం తోషంగా ఉందన్నారు. భూపేష్‌రెడ్డి జిల్లా అధ్యక్షుడుగా బాధ్యతలు చేపట్టి రాజకీయాల్లో తనదైన శైలిలో ముద్ర వేస్తారని ఆకాంక్షించారు. వచ్చే ఎన్నికల్లో భూపేష్‌రెడ్డి సారథ్యంలో టిడిపి విజయఢంకా మోగిస్తుందని పేర్కొన్నారు.

రంగుల దుస్తులతో ఆకట్టుకున్న కవలలు

వేంపల్లె : రంగుల దుస్తులతో కవల పిల్లలు పలువురిని ఆకట్టుకున్నారు. కవల దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక విజయభారతి పాఠశాలలో జాతీయ కవలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కవలల పిల్లలు రంగు రంగుల దుస్తులతో పాఠశాలకు రావడంతో పాఠశాల ఆవరణ కళకళలాడింది. విజయభారతి పాఠశాల


చిట్టిబోయిన సుబ్బరాయుడ్ని సన్మానిస్తున్న యాదవ సంఘం నాయకులు

రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా చిట్టిబోయిన సుబ్బరాయుడు

ప్రజాశక్తి - వేముల

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా చిట్టిబోయిన సుబ్బరాయుడు యాదవ్ ఎంపికైన సందర్భంగా గురువారం సాయంత్రం కడప ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో యాదవ సంఘం నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలను గుర్తించి పదవులు కేటాయించడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో అన్నెం నాగ మల్లయ్య, నూకనబోయిన గంగాధర్, చెక్కా కృష్ణమూర్తి, పోటు గంగా భాస్కర్, బెటాలియన్ కృష్ణ, చావలి రమణ, ఎంపీటీసీ సుబ్బనరసయ్య, వెంకటసుబ్బయ్య, యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

పశువుల ఆరోగ్య సంరక్షణపై జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాశక్తి - వేంపల్లె


పశుపోషణ కిట్లు అందజేస్తున్న పశువైద్యాధికారులు

పశువుల ఆరోగ్య సంరక్షణ, పశుపోషణ, యాజమాన్య పద్ధతులపై రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకులు అమర్నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కత్తులూరు గ్రామంలో గురువారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో ఉన్న 15 పశువులకు గర్భకోశ సంబంధిత సమస్యలకు చికిత్సలు చేశారు. 36 దూడలకు నట్టల నివారణ మం దును తాపారు. పశువులకు సం బంధించి పలు సూచనలు చేశారు. కార్యక్ర మంలో జిల్లా పశుగణాభివృద్ధి అధికారి సుధాకర్, డాక్టర్ సాదిక్ బాషా, డాక్టర్ ఓబుల్‌రెడ్డి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించి, వ్యాపారవేత్తలుగా ఎదగాలని డిఆర్‌డిఏ పీడీ డాక్టర్ రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. మండల సమాఖ్యకు సంబంధించి విజన్ టు ట్రైనింగ్ కార్యక్రమం గురువారం వెలుగు కార్యాలయంలో నిర్వహించారు. ప్రభుత్వాలు డ్వాక్రా మహిళలకు పలు రుణాల ద్వారా వ్యాపారాలు నిర్వహించుకునేందుకు ప్రోత్సహిస్తున్నాయని తెలిపారు. తద్వారా జీవనోపాధిని మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, స్థిర జీవనోపాధి మెరుగుపరుచుకునేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో తొమ్మిది మండలాలకు సంబంధించిన టిఓటిలు, వెంకటేశ్వరరావు, బాలస్వామి, ఏపీఎంలు, ఏపీఎం జగదీశ్వరి, సీసీలు, ఎల్‌సి సీసీలు, అకౌంటెంట్, ఈసీ మెంబర్స్ పాల్గొన్నారు.

బైరెడ్డిని కలిసిన యువజన నాయకులు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

వైసిపి నాయకుడు బైరెడ్డి సిద్ధార్థరెడ్డిని హైదరాబాద్‌లో గురువారం పులివెందులకు చెందిన వైసిపి యువజన విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుంకర రవికుమార్, పులివెందుల నియోజకవర్గ బీసీల అధ్యక్షుడు చెన్నూరు కార్తీక్, ఆదిరెడ్డి, ప్రేమ్‌రెడ్డి, పుల్లారావు కలిశారు. ఇటీవల రవికుమార్‌ను రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా పార్టీ నియమించింది. ఈ సందర్భంగా వారు బైరెడ్డి సిద్ధార్థరెడ్డిని కలిసి సత్కరించారు.


బైరెడ్డిని సన్మానించిన యువజన నాయకులు

IN THE COURT OF THE HONORABLE JUNIOR CIVIL JUDGE, KAMALAPURAM
I.A. No. 416 / 2025 In
O.S. No. 114 / 2025

Boreddy Bala Venkata Reddy, Son of Rama lakshmi Reddy, residing at Chilamakuru Village and Post, Yerraguntla Mandal, Kadapa District. **...Petitioner/Plaintiff**

Vs

Dudde Vijaya Bhaskar @ Dadda Vijaya Bhaskar, son of Ramaiah @ Venkata Ramana, residing at RTPP Road, Chilamakur Village, Yerraguntla Mandal, Kadapa District. **...Respondent /Defendant**

NOTICE

పై నెంబరు దావాలోని ప్రతివాది అయిన నీకు నోటీసు తీసుకొనుటకు రాజశ్రీ కోర్టు వారు ఉత్తర్వు చెసివున్నారు. అట్టి ఉత్తర్వు మేరకు నువ్వు గాని నీ వకీలు ద్వారా గాని రాజశ్రీ కోర్టు యెదుట హాజరు ఆగుటకు 29-12-2025వ తేదీన ఉదయం 10.30 గంటలకు వాయిదా వేసివున్నారు. నీకు ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొనవలసినది, లేని యెడల రాజశ్రీ యెడల రాజశ్రీ కోర్టు వారు నిన్ను పరోక్షముగా తీర్మానించబడును.

వాయిదా తేది: 29-12-2025

B. NARAYANA REDDY
వాది తరపున న్యాయవాది,
KAMALAPURAM

మహారాజశ్రీ ప్రొద్దుటూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు
O.S.No. 325/2024

ఉండేల చంద్ర ఓబుళ రెడ్డి, S/o గురివిరెడ్డి, హిందూ, 41 సం॥, వ్యాపారం, ప్లాట్ నెం.బి3, సెకండ్ ఫ్లోర్, ప్రగతి అపార్ట్‌మెంట్, కరివేపాకు వీది, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా. 7799857679. **...వాది**

Vs

1. కుండా లక్ష్మీదేవి, S/o చౌడయ్య, హిందూ, 64 సం॥లు భర్త పోషణ, డోర్‌నెం.2/20, బెల్లాల వీది, జమ్మలమడుగు టౌన్ & వగైరా. **...ప్రతివాదులు**

సమను/నోటీసు

పై నెంబరు దావాను దావా షెడ్యూలు దాఖల ఆస్థికి హక్కు నిర్ధారణ, పరమనెంట్ ఇంజక్షన్ వగైరాలు రాకోరి 1వ ప్రతివాది అయిన నీపైన మరియు ఇంకొంత మంది పైన దాఖలు చేస్తు I.A.No.800/2024వ పిటిషన్‌ను ఎటువంటి కన్‌స్ట్రక్షన్స్ చేయకుండా I.A.No.802/2024వ పిటిషన్‌ను క్రయవిక్రయాలు జరుపకుండా I.A.No.801/2024వ పిటిషన్‌ను Temporary Injuction కోరి దాఖలు చేసివున్నారు. అట్టి పిటిషన్‌ల యందు దావా యందు 1వ ప్రతివాది/1వ రెస్పాండెంట్ అయిన నీకు ఏవైనా ఆక్షేపణలు వున్న యెడల 26.2.2026వ తేదీన పై కోర్టు యందు ఉ.10.30 గం॥లకు స్వయంగా కానీ, లాయరు గారి ద్వారా కానీ హాజరై తెలుపుకొనవలెను. లేనిచో నీ పరోక్షమున ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును అని ఇందుమూలంగా తెలియజేడయమైనది.

వాయిదా తేది: 26.2.2026

//By Order of the Court//
ఎన్.వి.వరప్రసాద్
అడ్వకేట్, ప్రొద్దుటూరు.

మహారాజశ్రీ ప్రొద్దుటూరు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S.No. 27/2024

దేవిరెడ్డి గోపినాథ్ రెడ్డి, S/o జయరామిరెడ్డి, వయస్సు 32 సం॥లు, డోర్‌నెం.3/106-1, ప్రకాష్ నగర్, వైఎమ్ఆర్ కాలనీ, ప్రొద్దుటూరు టౌన్, కడప జిల్లా. **...వాది**

Vs

గుండ్లదుర్తి ఆదినారాయణ రెడ్డి, S/o రామచంద్రారెడ్డి, వయస్సు 33 సం॥లు, డోర్ నెం. 36/238, శ్రీసాయిరామ్ స్కూల్ వీధి, చిన్నచౌకు, కడప టౌన్. **...ప్రతివాది**

పై నెంబరు దావాను వాది, ప్రతివాది అయిన నీపైన దావా మొత్తం రాకోరి పై దావా దాఖలు చేసివున్నాడు. అట్టి దావా యందు నీకు ఏమైనా ఆక్షేపణలు వున్న ఎడల పై కోర్టు యందు 2.3.2026వ తేదీన ఉదయం 10.30 ని॥లకు హాజరు కావలెయును. లేనంతట పరోక్షంగా తీర్మానించబడును.

వాయిదా తేది: 02.03.2026

T.PADMAJA, M.Com., LL.M.,
Advocate,
PRODDATUR.

కడప ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S.No. 998/2024

తిప్పలూరు అమ్మణ్ణి, W/o చిన్న నాగిరెడ్డి, D/o సొనేపల్లి పెద్ద క్రిష్టారెడ్డి, డోర్‌నెం.3/229, మొరాయపల్లె గ్రామం, చాపాడు మండలం, కడప జిల్లా. **...వాది**

Vs

1. సానెపల్లి రామసుబ్బారెడ్డి, S/o పెద్ద రామక్రిష్టారెడ్డి, అడ్వకేట్, D.No.45/447-6, బాలాజినగర్, చెమ్ముమియా పేట, కడప సిటీ, కడప జిల్లా.
2. సానేపల్లి నాగేశేఖర్ రెడ్డి, S/o లేట్ రామచంద్రారెడ్డి, బసవతారక లా కాలేజి దగ్గర, రవీంద్రనగర్, కడప సిటీ, కడపజిల్లా.
3. సానేపల్లి కళావతి, W/o మోహన్‌రెడ్డి, D/o లేట్ రామ చంద్రారెడ్డి, బసవతారక లా కాలేజి దగ్గర, రవీంద్రనగర్, కడప సిటీ, కడప జిల్లా.
4. సానేపల్లి ఇందిర, W/o రామసుబ్బారెడ్డి, డోర్‌నెం.45/447-6, బాలాజినగర్, చెమ్ముమియాపేట, కడప సిటీ, కడప జిల్లా.

...1 to 3 & 6 ప్రతివాదులు

1 to 3 & 6 ప్రతివాదులకు సమన్స్

దావాలోని వాది దావా ఆస్థులను భాగపరిష్కారం కోరి మీ పైన మరియు 4, 5&7 ప్రతివాదులుపైన దావా దాఖలు చేసినది. ఇందులో మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల 29.12.2025వ తేదీన పగలు గం॥10.30 ని॥లకు పై కనబరచిన కోర్టు యందు హాజరై తెలుపుకోవలెను. లేనంత ట కోర్టు వారు ఈ దావాను మీ పరోక్షమున తీర్మాణించబడును.

B.SREENIVASULA REDDY B.Sc., LL.B.,
K.SIVA KESAVA
Advocates,
PRODDATUR.
T.OBULA REDDY
Advocate, KADAPA.

మహారాజశ్రీ ప్రొద్దుటూరు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు
E.P.No. 7/2024
O.S.No. 97/2012

షేక్ పల్నాటి నజీర్ అహమ్మద్, S/o అబ్దుల్ రహీం, R/o డోర్‌నెం.8-6-3/1, రామసుబ్బారెడ్డి వీధి, ఆళ్ళగడ్డ టౌన్ & మండలం, కర్నూల్ జిల్లా. **...పిటిషనర్**

Vs

కమలాకరం కేశవేంద్రరాజు, S/o నరసింహరాజు, R/o కృష్ణంపల్లి గ్రామం, కానగూడూరు పోస్ట్, దువ్వూరు మండలం, కడప జిల్లా. ప్రస్తుత అడ్రస్సు జి.వి.సత్రం, మైదుకూరు మండలం, కడప జిల్లా. **...రెస్పాండెంట్**

నోటీసు

పై నెంబరు E.P.లోని J.Dr. అయిన నీపైన పై కోర్టు యందు పిటిషనరు పై E.P.ని దాఖలు చేసి ఉన్నాడు. సదరు E.P. యందు రూల్ 22 నోటీసు నిమిత్తము పై E.P.ని దాఖలు చేయుట కలిగిన ఆలస్యమును మన్నించి కోరుచు పై పిటిషన్ దాఖలు చేసి ఉన్నాడు. అట్టి రూల్ 22 పిటీషన్ యందు నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల పై కోర్టు యందు 30.12.2025 తేదీన ఉదయం 10.30 ని॥లకు హాజరయ్యి ఆక్షేపణలు తెలుపవలెయును. లేనంతట పరోక్షముగా తీర్మానించబడును.

వాయిదా తేది: 30.12.2025

T.PADMAJA, M.Com., LL.M.,
Advocate, PRODDATUR.

కడప ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
I.A.No. 1431/2024
O.S.No. 998/2024

తిప్పలూరు అమ్మణ్ణి, W/o చిన్న నాగిరెడ్డి,D/o సొనేపల్లి పెద్ద క్రిష్టారెడ్డి, డోర్‌నెం.3/229, మొరాయపల్లె గ్రామం, చాపాడు మండలం, కడప జిల్లా. **...పిటిషనర్(వాది)**

Vs

1. సానెపల్లి రామసుబ్బారెడ్డి, S/o పెద్ద రామక్రిష్టారెడ్డి, అడ్వకేట్, D.No.45/447-6, బాలాజినగర్, చెమ్ముమియా పేట, కడప సిటీ, కడప జిల్లా.
2. సానేపల్లి నాగేశేఖర్ రెడ్డి, S/o లేట్ రామచంద్రారెడ్డి, బసవతారక లా కాలేజి దగ్గర, రవీంద్రనగర్, కడప సిటీ, కడపజిల్లా.
3. సానేపల్లి కళావతి, W/o మోహన్‌రెడ్డి, D/o లేట్ రామ చంద్రారెడ్డి, బసవతారక లా కాలేజి దగ్గర, రవీంద్రనగర్, కడప సిటీ, కడప జిల్లా.
4. సానేపల్లి ఇందిర, W/o రామసుబ్బారెడ్డి, డోర్‌నెం.45/447-6, బాలాజినగర్, చెమ్ముమియాపేట, కడప సిటీ, కడప జిల్లా.

...1 to 3 & 6 రెస్పాండెంట్లు(1 to 3 & 6 ప్రతివాదులు)

1 to 3 & 6 రెస్పాండెంట్లు (1 to 3 & 6ప్రతివాదులు)కు నోటీసు

ఈ నెంబరులోని పిటిషనరు (వాది) మీ పైన మరియు 4,5&7 రెస్పాండెంట్లు పైన పిటిషన్ షెడ్యూలు దాఖలా ఆస్తులపైన మీరు ఎవ్వరికే గాని క్రయ, విక్రయాలు చేయకూడదని కోరి పిటిషన్ దాఖలు చేసినది. ఇందులో మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల 29.12.2025వ తేదీన పగలు గం॥10.30 ని॥లకు పై కనబరచిన కోర్టు యందు హాజరై తెలుపుకోవలెను. లేనంతట కోర్టు వారు ఈ దావాను మీ పరోక్షమున తీర్మానించబడును.

B.SREENIVASULA REDDY B.Sc., LL.B.,
K.SIVA KESAVA
Advocates,
PRODDATUR.
T.OBULA REDDY
Advocate, KADAPA.

మహారాజశ్రీ ప్రొద్దుటూరు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు
O.S.No. 62/2023

గాజులపల్లె రమణయ్య, S/o సుబ్బరాయుడు, హిందూ, 63 సం॥, వ్యాపారం, 10/614, కెకెస్ట్రీట్, ప్రొద్దుటూరు. **...పిటీషనర్**

Vs

1. నారపురెడ్డి జనార్ధన్ రెడ్డి, S/o రామిరెడ్డి, హిందూ 45 సం॥,
2. నారపురెడ్డి శివలక్ష్మి, S/o జనార్ధన్ రెడ్డి, హిందూ, 44 సం॥.

సాకిన్ ఇద్దరూ డోర్‌నెం.15/960/1, మోడంపల్లి, ప్రొద్దుటూరు.

...R1, R2 రెస్పాండెంట్లు

ప్రతివాదికి దావా సమను

పై నెంబరు I.P. నందు R1, R2 రెస్పాండెంట్లు అయిన మీకు ఏవైనా ఆక్షేపణలు వున్న యెడల పై కోర్టు యందు 3.1.2026వ తేదీన ఉ 10.30 గం॥లకు స్వయంగా కానీ, లాయరు గారి ద్వారా కానీ హాజరై తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును అని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

వాయిదా తేది: 3.1.2026

//By Order of the Court//
ఎన్.వి.వరప్రసాద్
అడ్వకేట్, ప్రొద్దుటూరు.

మహారాజశ్రీ ప్రొద్దుటూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో
O.S.No. 501/2022

Union Bank of India, rep represented by its Branch Manager, zinna Road Branch, Proddatur Town, Kadapa District. **...Plaintiff**

Vs

1. Potanaboyana Siva Prasad, S/o Chennaiah, 50 years, Hindu, D.No.2/85, Pedda Pasupula Village, Peddamudiam Mandal, Kadapa District.
Sri Sainath ware house godowns by its Defendants 2 to 5 are godown partners/owners.
2. Bapathi Venkata Ramana Reddy, S/o Pedda Konda Reddy, 42 years, D.No.3/83, Peddapasupula Village, Peddamudiam Mandal, Kadapa Dist.
3. Bapathi Shamala Devi, W/o Venkata Ramana Reddy, 40 years, Godown Proprietor, D.No.3/83, Peddapasupula Village, Peddamudiam Mandal, Kadapa Dist.
4. Bapathi Venkateswara Reddy, S/o Pedda Konda Reddy, 47 years, D.No.3/83, Peddapasupu la Village, Peddamudiam Mandal, Kadapa Dist.
5. Bapathi Narayana Reddy, S/o Chinna Konda Reddy, 45 years, residing Peddapasupula Village, Peddamudiam Mandal, Kadapa Dist.

...Defendants

దావా సమను

పై నెంబరు దావాను ప్రతివాదులు పైన దావా రికవరీకి గాను దావా దాఖలు చేయడమైనది. దావాలోని ప్రతివాదులు 1to5 అయిన మీరు పై కోర్టులో 19.01.2026వ తేదిన ఉదయం 10.30 ని॥లకు మీరు గాని మీ తరపున వకీలు గారు కానీ హాజరు కావలెను. అట్లు హాజరు కానంతట మీపైన పరోక్షంగా తీర్మాణించబడును.

వాయిదా తేది: 19.01.2026.

//రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు//
మెట్టుపల్లి సుధాకర్ రెడ్డి
అడ్వకేట్, ప్రొద్దుటూరు.
సెల్: 9849226642.

IN THE COURT OF THE HONORABLE JUNIOR CIVIL JUDGE, KAMALAPURAM
O.S.No. 114/2025

Boreddy Bala Venkata Reddy, Son of Rama lakshmi Reddy, residing at Chilamakuru Village and Post, Yerraguntla Mandal, Kadapa District. **...Plaintiff**

Vs

Dudde Vijaya Bhaskar @ Dadda Vijaya Bhaskar, son of Ramaiah @ Venkata Ramana, residing at RTPP Road, Chilamakur Village, Yerraguntla Mandal, Kadapa District. **...Defendant**

SUMMON

పై నెంబరు దావాలోని ప్రతివాది అయిన నీకు దావా సమను తీసుకొనుటకు రాజశ్రీ కోర్టు వారు ఉత్తర్వు చేసివున్నారు. అట్టి ఉత్తర్వు మేరకు నువ్వు గాని నీ వకీలు ద్వారా గాని రాజశ్రీ కోర్టు యెదుట హాజరు ఆగుటకు 29-12-2025వ తేదీన ఉదయం 10.30 గంటలకు వాయిదా వేసివున్నారు. నీకు ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొనవలసినది. లేని యెడల రాజశ్రీ కోర్టు వారు నిన్ను పరోక్షముగా తీర్మానించబడును.

వాయిదా తేది: 29-12-2025

B. NARAYANA REDDY
వాది తరపున న్యాయవాది,
KAMALAPURAM

మహారాజశ్రీ ప్రొద్దుటూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో
O.S.No. 527/2022

Union Bank of India, rep represented by its Branch Manager, zinna Road Branch, Proddatur Town, Kadapa District. **...Plaintiff**

Vs

1. Sayyad Mulla Mahaboob Basha, S/o Masoon Saheb, 49 years, D.No.1/42B, Pedda Pasupula Village, Peddamudiam Mandal, Kadapa District.
Sri Sainath ware house godowns by its Defendants 2 to 5 are godown partners/owners.
2. Bapathi Venkata Ramana Reddy, S/o Pedda Konda Reddy, 42 years, D.No.3/83, Peddapasupula Village, Peddamudiam Mandal, Kadapa Dist.
3. Bapathi Shamala Devi, W/o Venkata Ramana Reddy, 40 years, Godown Proprietor, D.No.3/83, Peddapasupula Village, Peddamudiam Mandal, Kadapa Dist.
4. Bapathi Venkateswara Reddy, S/o Pedda Konda Reddy, 47 years, D.No.3/83, Peddapasupu la Village, Peddamudiam Mandal, Kadapa Dist.
5. Bapathi Narayana Reddy, S/o Chinna Konda Reddy, 45 years, residing Peddapasupula Village, Peddamudiam Mandal, Kadapa Dist.

...Defendants

దావా సమను

పై నెంబరు దావాను ప్రతివాదులు పైన దావా రికవరీకి గాను దావా దాఖలు చేయడమైనది. దావాలోని ప్రతివాదులు 1to5 అయిన మీరు పై కోర్టులో 24.12.2025వ తేదిన ఉదయం 10.30 ని॥లకు మీరు గాని మీ తరపున వకీలు గారు కానీ హాజరు కావలెను. అట్లు హాజరు కానంతట మీపైన పరోక్షంగా తీర్మాణించబడును.

వాయిదా తేది: 24.12.2025.

//రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు//
మెట్టుపల్లి సుధాకర్ రెడ్డి
అడ్వకేట్, ప్రొద్దుటూరు.
సెల్: 9849226642.